



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 284 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 20 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 284 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 20 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

## మహిళలంటే ఎవరికి గౌరవం ఉన్నట్లు.. మాకా లేక చంద్రబాబుకా?: జగన్

- అక్కాచెల్లెమ్మలకు 32 లక్షల ఇళ్ల పట్టాలను మా ప్రభుత్వం ఇచ్చింది
- అందులో 22 లక్షల ఇళ్లు సాంక్షన్ చేశాం, 10 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చామన్న జగన్
- నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు ఇచ్చేలా చట్టం తీసుకొచ్చామని వ్యాఖ్య
- అత్యాచారానికి గురైన దళిత బాలికను ఫిర్యాదు చేయకుండా బెదిరించారన్న జగన్



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ లో అక్కాచెల్లెమ్మలకు అండగా ఉన్నది, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయాలని తపన పడ్డది తమ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. మహిళలకు సమాన ప్రాధాన్యం దక్కాలని చిత్తశుద్ధితో కృషి చేశామని వివరించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఇందుకోసం ప్రత్యేకంగా చట్టం తీసుకొచ్చి అమలు చేశామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని 32 లక్షల నిరుపేద మహిళలకు వారిపేరుతోనే ఇళ్ల పట్టాలను జారీ చేశామని గుర్తుచేశారు. అందులో 22 లక్షల ఇళ్లను సాంక్షన్ చేసి, పది లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చామని వెల్లడించారు. మహిళలంటే గౌరవం ఎవరికి ఉందనేది ఈ చర్యలతో తెలిసిపోతుందని చెప్పారు.

### మహిళలకు చంద్రబాబు చేసిందేంటి?

మహిళల పట్ల చంద్రబాబుకు నిజంగా గౌరవం ఉందా అని జగన్ ప్రశ్నించారు. నిజంగా మహిళలపై గౌరవం ఉంటే రాష్ట్రంలో అక్కాచెల్లెమ్మలపై దారుణాలు జరుగుతుంటే చర్యలు ఎక్కడ తీసుకున్నారని నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతంలో, మాజీ మంత్రి పరిటాల సునీత స్వగ్రామం వెంకటాపురానికి కూతవేటు దూరంలో ఉన్న ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై దౌర్జన్యం జరిగిన సంగతి జగన్ గుర్తుచేశారు. గ్రామానికి చెందిన దళిత బాలికపై టీడీపీ నేతలు కొందరు సామూహిక అత్యాచారం చేసి బెదిరించారని చెప్పారు. వారి బెదిరింపులకు భయపడి బాధిత కుటుంబం మౌనాన్ని ఆశ్రయించగా.. బాలిక గర్భందాల్చడంతో విషయం బయటపడిందని గుర్తుచేశారు. అయితే, కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా బాధిత కుటుంబాన్ని నిందితులు బెదిరించారని ఆయన ఆరోపించారు. బాధిత బాలికకు న్యాయం చేయాలనే తపన, నిందితులపై చర్యలు తీసుకోవాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని జగన్ దుయ్యబట్టారు. మరో గిరిజన బాలిక కనిపించకుండా పోతే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని,

ఆ తర్వాత ఆ బాలిక శవమై కనిపించిందని గుర్తు చేశారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో అప్పు చెల్లించలేదనే కారణంతో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేశారని జగన్ వివరించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాక అప్పుడు చంద్రబాబు స్పందించారని విమర్శించారు. ఈ సంఘటనలను బట్టి మహిళలంటే ఎవరికి గౌరవం ఉందో ప్రజలే నిర్ణయించాలని జగన్ అన్నారు.

---

## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ


- ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై చర్చ
- నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష

వివరాలు 2లో..



---

## నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ పై ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. రౌడీలకు విగ్రహాలు పెడతారా.. . ఎవరైనా నేరాలను ప్రోత్సహిస్తారా అంటూ ప్రశ్నించారు చంద్రబాబు. చంపండి, నరకండి అంటూ ఎవరైనా మాట్లాడతారా, హింసను ప్రోత్రసహిస్తూ పోలీసులపై నిందలు మోపుతారా అంటూ మండిపడ్డారు చంద్రబాబు. తమ ప్రభుత్వం ఎవరిని టార్గెట్ చేయలేదని, చట్టం

వివరాలు 2లో..

---

### జగన్... 'యోగాంధ్ర'లో

## పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో



- జగన్ మానసిక పరిస్థితి బాగోలేదన్న మంత్రి అనగాని
- గంజాయి బ్యాచ్, ఉన్మాదులతో జగన్ తిరుగుతున్నారని ఆరోపణ
- జగన్‌లో ఎర్రగడ్డ ఆసుపత్రి రోగుల లక్షణాలున్నాయని తీవ్ర విమర్శ
- 2024 ఎన్నికల ఫలితాలతో జగన్ మానసిక స్థితి దెబ్బతిన్నదని వ్యాఖ్య

వివరాలు 2లో..

---

## జగన్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల



- బెట్టింగ్ లకు పాల్పడిన వారి కుటుంబాలకు పరామర్శలా అని షర్మిల ప్రశ్న
- బెట్టింగ్ లకు పాల్పడిన వారికి విగ్రహాలు కట్టడమేమిటని మండిపాటు
- బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారన్న షర్మిల

వివరాలు 2లో..



## నేడు శ్రీ వకుళామాత వారి ఆలయం తృతీయ వార్షికోత్సవం



**తిరుమల పెన్ పవర్ జూన్ 19 :** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తల్లియైన శ్రీ వకుళామాత ఆలయం తృతీయ వార్షికోత్సవం జూన్ 20న నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. తిరుపతి సమీపాన పేరూరు బండపై శ్రీ వకుళామాత ఆలయం విరాజిల్లుతోంది. శ్రీనివాసుని దివ్యానుగ్రహం, భక్తుల సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానములు సువర్ణ శోభితమైన దివ్యవిమాన రాజగోపురములతో కూడిన సుందరమైన ఆలయంను నిర్మించారు. ఈ ఆలయం నందు శ్రీవారి ఆజ్ఞ మేరకు శ్రీవారికి నిత్యోత్సవాది కైంకర్యములను నిర్వహించే శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రోక్త విధిగా సంప్రోక్షణాది కార్యక్రమములు నిర్వహించి భక్త జనులకు అమ్మవారి దర్శనం కల్పించుటకు సకల సౌకర్యములు కల్పించినారు. అనది కాలంలోనే అమ్మవారి అనుగ్రహము వలన తమ అభీష్టసిద్ధి పొందిన భక్తులు విశేష సంఖ్యలో విచ్చేస్తున్నారు.

**జూన్ 20న తృతీయ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలు :** శుక్రవారం ఉదయం 5.30 - 6.00 గం.ల మధ్య సుప్రభాతం, ఉదయం 6 - 8 గం.ల మధ్య నిత్యకైంకర్యాలు, మూలవర్లకు అభిషేకం, అలంకారం, నివేదన, ఉదయం 09.00 -11 గం.ల మధ్య విష్వక్సేనారాధన, పుణ్యాహవచనము, అంకురార్పణం, మహాశాంతి హెూమం, పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఉదయం 11 - 12 గం.ల మధ్య ఉత్సవమూర్తులకు అష్టోత్తర శతకలశాభిషేకము చేపడుతారు.




# తిరుమలలో భక్తుల సౌకర్యార్థం బస్సుల ఉచిత ట్రిప్పులు

### - అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి





**తిరుమల పెన్ పవర్ జూన్ 19 :** తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలలో ప్రైవేట్ వాహనాలు భక్తుల నుండి వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని చెప్పారు.

ఈ ఉచిత ట్రిప్పుల ద్వారా భక్తులకు, ఆర్టీసీకి అదనపు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ శ్రీవారి ధర్మ రథాల ద్వారా తిరుమలలో ప్రతిరోజూ 300 ట్రిప్పులను తిప్పుతోందని చెప్పారు. ఆర్టీసీ బస్సులు తోడవ్వడంతో అదనంగా 80 ట్రిప్పులు తిప్పేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ప్రతి రెండు నిమిషాలకు బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. భక్తులు తరువాయి 4లో..

## యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం..!!





**కడప, పెన్ పవర్ జూన్ 19 :** మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా... బుధవారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో ప్రత్యేకించి మీడియా మిత్రుల "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం మీడియా మిత్రుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెరగిరీలకు చెందిన వారు హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే వారికి యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి తరువాయి 4లో..

## యోగాతో కార్మికుల ఆరోగ్యం పదిలం

### - జిల్లా పరిశ్రమల శాఖ శ్రీనివాస్ యాదవ్



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 19 :** అనంతపురం జిల్లా పరిశ్రముల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం సిప్లాన్ డ్రగ్స్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యోగాతో కార్మికుల ఆరోగ్యము పదిలంగా



ఉంటుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యం కోసం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ మరియు యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రమోషన్ అధికారులు రవీంద్రనాథ్ రెడ్డి, భువనేశ్వరి, నిశాంత్, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, కృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మురళీకృష్ణ, ఐటీ కన్సల్టెంట్ సాగర్ తరువాయి 4లో..

### 21న యోగాంధ్ర కార్యక్రమంలో

# ప్రజలు స్వచ్ఛందంగా కదలి రండి

### - కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్ 19 :** ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో పండుగ వాతావరణంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 6-45 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన దాదాపు 8 లక్షల మంది పౌరులు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలోని విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా యోగంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నెల 21వ తేదీన నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో దాదాపు 5,000 మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ముందంజలో ఉంచేలా చూడాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు భాగస్వామ్యం కావడం ద్వారా మన రాష్ట్రానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖ పట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేసి ఒత్తిడిని తగ్గించుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. జీవితంలో యోగాని భాగం చేసుకోవాలని, నిత్యం యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అగ్ని వీర్‌పై భారతవైమానిక దళ అధికారులు అవగాహన





**చిత్తూరు పెన్ పవర్ జూన్ 19 :** స్థానిక నాగయ్య కళాక్షేత్రం ప్రాంగణంలో యువతకు అగ్నిపత్ పథకం పైన భారత వైమానిక దళం అధికారులు అవగాహన కల్పించారు. అగ్నివీర్ వాయు పథకంలో భాగంగా 17 1/2 నుండి 21 సంవత్సరాల లోపు ఉన్న యువత దీనికి అర్హులు. ఈ సదస్సు ను నిర్వహించడానికి 12వ ఎయిర్మాన్ ఎలక్షన్ సెంటర్ సికింద్రాబాద్ నుండి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కార్పోరల్ సందీప్, సురేంద్ర సింగ్ లు విచ్చేసారు. ఈ పథకంలో భాగంగా యువతకు లభించే అవకాశాలు, జీతం మరియు సదుపాయాలు, స్కిల్ సర్టిఫికెట్ ఉపయోగాల గురించి సవివరంగా వివరించారు. 2022 నుండి ఈ పథకం అందుబాటులో ఉంది. సాయుధ దళాలలో పనిచేయాలనుకునే వారికి నాలుగు సంవత్సరాల పాటు అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు నగరం లో ఉన్న 12 కళాశాలల నుండి విద్యార్థులు హాజరయ్యారు. వివిధ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. చివరగా, అధికారులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## కేసీ కెనాల్ పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న శుభ్రత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి





**కడప పెన్ పవర్ జూన్ 19 :** కడప ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కేసీ కెనాల్ పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న శుభ్రత పనులను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలలో దోమల భూతాన్ని తగ్గించేందుకు ఇప్పటికే రూ.1 కోటి బడ్జెట్‌తో క్లీనింగ్ ప్రాసెస్ ప్రారంభించి, గేటు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థను వేరు చేస్తూ పటిష్టమైన శుభ్రత చర్యలు చేపడుతున్నారు. స్వచ్ఛ కడప కోసం కూటమి ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ముందుకు సాగుతుందని కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, ప్రముఖ సేవాకర్త తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు లయన్ మన్సూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసింది పాదయాత్రే.. పోరాటం కాదు..!

### - వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ - పాదయాత్ర చివరి రోజు అడుగడుగునా పోలీసుల అడ్డంకులు





**కళ్యాణదుర్గం, పెన్ పవర్ జూన్ 19 :** ఆర్డీటీ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య నాయకత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేపట్టిన 'సేవ్ ఆర్డీటీ' పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. చివరి రోజు గురువారం కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డీటీ ఆస్పత్రి వరకు పాదయాత్ర జరగాల్సి ఉండగా పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. చివరకు ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించేందుకు సైతం పోలీసులు అనుమతించలేదు. గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం శివారుకు చేరుకోగానే పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి బైపాస్ మీదుగా వెళ్లాలంటూ అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగి కాసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత టీ సర్కిల్ మిట్ట సమీపంలో ప్రజలను ఉద్దేశించి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ నేతలు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి ప్రసంగించారు. పాదయాత్రను చివరి రోజు కూడా అడ్డుకోవడంపై వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆర్డీటీ సంస్థ దళిత, గిరిజన, దివ్యాంగులు, పేదవర్గాలకు ఐదున్నర దశాబ్ధాలుగా సేవలు అందించిందని.. అలాంటి సంస్థకు కష్టం వస్తే ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలన్నారు. కానీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ, 14 ఎమ్మెల్యే స్థానాలను గెలిపిస్తే ఆర్డీటీకి వచ్చిన ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. తలారి రంగయ్య పాదయాత్ర ప్రారంభించాక అధికారాన్ని అడ్డంపెట్టుకుని అనేక అవాంతరాలు సృష్టించారని, కానీ అవేవీ పాదయాత్రను అడ్డకోలేకపోయాయని గుర్తు చేశారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాదయాత్రలో భాగస్వాములై ఆర్డీటీ సంస్థ ప్రాధాన్యతను తెలియజేశారని చెప్పారు. ఆర్డీటీకి ఏడాదిగా ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకపోవడంతో సంస్థ మనగడకు ప్రమాదం వస్తోందని.. చివరకు ఇతర దేశాల్లో సేవలు కొనసాగించుకునే ఆలోచనలు ప్రారంభం అయ్యాయన్నారు. ఐదున్నర దశాబ్ధాలుగా విద్య, వైద్యపరంగా ఆర్డీటీ సేవలు అమూల్యమని చెప్పారు. కళ్యాణ దుర్గం, బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆస్పత్రుల్లో ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల హృదయాల్లో ఆర్డీటీ నిలిచిపోయిందన్నారు. "ఏడాదిగా ఆర్డీటీ మనుగడకు ముప్పు వచ్చింది. దీని వల్ల మాంఛూ ఫెర్రర్‌కో.. అన్నే ఫెర్రర్‌కో నష్టం జరగదు. అంతిమంగా నష్టపోయేది ప్రజలే" అని చెప్పారు. ఆర్డీటీ సమస్యను కేంద్రానికి విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రజలు స్వచ్ఛందంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. బీజేపీ, టీడీపీ, జనసేనకు ఓటేసి గెలిపించినా ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. గతంలోనే తరువాయి 4లో..

## "హ్యాపీ ఆంధ్రప్రదేశ్.. హెల్తి ఆంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు"

రిటైర్డ్ లెక్చరర్ రామాంజనేయులరెడ్డి



**కడప పెన్ పవర్ జూన్ 19 :** హ్యాపీ ఆంధ్రప్రదేశ్ – హెల్తీ ఆంధ్ర ప్రదేశ్" అన్న నినాదంతో ఆ దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో యోగాంధ్ర పేరుతో కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగ్గ అంశం. మన పూర్వీకులు ఆరోగ్య ప్రదాతగా యోగాభ్యాసం చేసేవారనీ, మా ఇంట్లో మాకు.. చిన్నతనం నుంచే సూర్యోదయానికి ముందే లేచి యోగాసనాలు చేయడం అలవాటయ్యింది. ప్రాణాయామం చేయడం వల్ల ఊపిరి తిత్తులు శుభ్రపడి జలుబు, దగ్గు వంటి ఎలాంటి రుగ్మతలు దరిచేరవు. వజ్రాసనం, పద్మాసనం.. వంటి ఆసనాలు వేయడం వల్ల శరీరం ఫ్లెక్సిబుల్గా మారుతుంది. సూర్యనమస్కారాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే మా ఇంట్లో ఇప్పటికీ క్రమం తప్పకుండా యోగాసనాలు చేస్తుంటాం.

## మామిడి రైతులకు చివరి కేజి వరకు కొనుగోలు - జిల్లా జాయింట్ కలెక్టర్



**బంగారుపాళెం, పెన్ పవర్ జూన్ 19 :** మామిడి రైతులకు నష్టం వాటిల్లకుండా చివరి కేజి వరకు మామిడి కొనుగోలు చేయడం జరుగుతుందని జేసీ విద్యాదరి పేర్కొన్నారు. గురువారం బంగారుపాలెం మండలం నలగాంపల్లి గ్రామంలోని సన్ గోల్డ్ గుజ్జు పరిశ్రమను జాయింట్ కలెక్టర్ సందర్శించి మామిడి రైతులకు టోకెన్ ల మంజూరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తోతాపురి మామిడిని చివరి కేజీ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెంది పక్వానికి రాక మునుపే మామిడి కాయలను గుజ్జు పరిశ్రమలకు తరలించవద్దని సూచించారు. మండలాల్లో గ్రామ సభల ద్వారా మామిడి అమ్మకం పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మామిడి రైతులకు సలహాలు, సూచనల కొరకు ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద షిఫ్ట్ ల వారీగా ప్రభుత్వ ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. మామిడి రైతుల సందేహాలు నివృత్తికి హెల్ప్ లైన్ నెంబర్ 08572-242777, 9491077325 లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో డీఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి - కలెక్టర్ సంతాపం



**నంద్యాల, పెన్ పవర్ జూన్ 19 :** మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.

## రేషన్ కార్డుదారులకు ఇబ్బందులు కలగనీయద్దు



**పలమనేరు జూన్ 19, (పెన్ పవర్) :** రేషన్ కార్డుదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ పంపిణీ సక్రమంగా నిర్వహించాలని పలమనేరు తహసిల్దార్ ఇన్బనాధన్ ఆదేశించారు. పలమనేరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం పలమనేరు పట్టణ మరియు మండల రేషన్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రేషన్ దుకాణాలు ఆథరైజేషన్ మేరకు ఎక్కడైతే కేటాయించారో ఆ చిరునామాలోనే షాపులను నిర్వహించాలన్నారు. తమకు అనుకూలంగా ఉందని ఎక్కడపడితే అక్కడ షాపులను ఏర్పాటు చేసుకొని కార్డుదారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక షాప్ వద్ద నోటీస్ బోర్డు స్టాక్ వివరాలు ఇతరత్రాలను తప్పక ఏర్పాటు చేయాలన్నారు. కార్డుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన పనివేళల్లో నిత్యవసరాలు పంపిణీ చేయాలన్నారు. ఇకపై ప్రతినెలా ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలు ఉంటాయని స్టాక్లో వ్యత్యాసాలు ఉంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని కాబట్టి పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. అనంతరం డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీలర్ల సంఘం నాయకులు నరేంద్ర కుమార్, విశ్వనాథరెడ్డి, సనావుల్లా, లియాకత్, ముని కృష్ణయ్య, జుబేర్, జిలాని, యువరాజు, గోవిందు, రెడ్డెప్ప తదితరులున్నారు.

### సచివాలయ ఉద్యోగుల బదిలీల అంశంలో నిబంధనలను సడలించండి



**పలమనేరు జూన్ 19, (పెన్ పవర్) :** గ్రామ వార్డు సచివాలయాల హేతుబద్ధీకరణ మరియు బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉన్న పలు సమస్యలపై నిబంధనలను సడలించాలని రెవెన్యూ మండలం ప్రామాణికంగా తీసుకొని స్థానికంగా పనిచేస్తున్న ఉద్యోగులను వారి రెవెన్యూ మండలం నుండి తప్పక బదిలీ చేయడం అనే నిబంధనను సడలించాలని లేదా గ్రామ లేదా వార్డు సచివాలయం ఒక యూనిట్ గా తీసుకొని అర్బన్ మరియు రూరల్ ఉద్యోగులను బదిలీ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి ఎస్ మురళి నాథ్ కోరారు అలాగే అంతర్ జిల్లాల పరస్పర మరియు జీవిత భాగస్వామి బదిలీ విషయంలో శాఖ పరంగా సానుకూలంగా జరిగేలా కోరారు.

## కేవలము నామమాత్రపు రుసుము 50 రూపాయలతో పట్టాదారులుగా నమోదు



**చిత్తూరు పెన్ పవర్ జూన్ 19 :** చిత్తూరు జిల్లాలో రీ-సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన భూ యజమానులకు సంతోషకర సమాచారము. రీ-సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వం వారు నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించియున్నారు. దీనికి గాను కేవలము నామమాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలను గ్రామ సచ్చివాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోనవలసినదిగా కోరుచున్నాము. ఈ సదవకాసమును జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకొని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించు కోవలసినదిగా కోరుచున్నాము. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకములైన "అన్నదాత సుఖీభవ" మరియు "తల్లికి వందనం" మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పదకములకు అర్హులుగా గుర్తించబడుదురు. "అన్నదాత సుఖీభవ" పథకంలో ఇబ్బంది వున్నవారు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత ఇవ్వబడును.

## ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవంపై అవగాహన



**చిత్తూరు పెన్ పవర్ జూన్ 19 :** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆదేశాలతో జిల్లా సికెల్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ చిత్తూరు నగర పరిధిలోని గాయత్రీ నగర్ నందు ఈ రోజు ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ బాలికలతో ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ మూర్తి గారు హాజరు అయినారు. ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం కింద జూన్ 19వ తారీఖున సికిల్ సెల్ పై అవగాహన కార్యక్రమాలు జరపడం జరుగుతుంది. సికిల్ సెల్ వ్యాధి అంటే శరీరం నందు గల రక్తంలోని హిమోగ్లోబిన్ నందు ఎర్ర రక్త కణాల క్షీణత మరియు కొంకి ఆకారపు కణాలు ఏర్పడి ఆక్సిజన్ సరఫరా లోపించి, రక్త ప్రవాహం మందగించి పక్షవాతం మరియు దీర్ఘకాలిక అంటువ్యాధులకు దోహదపడుతుంది. ఈ వ్యాధి లక్షణాలు: శ్వాస సరిగా ఆడక పోవటం, ఆకలి తగ్గిపోవడం, కామెర్ల లక్షణాలు కనిపించడం, జ్వరం, కీళ్ల నొప్పులు ,అలసట. ఈ వ్యాధి ఉన్న తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుంది. వంశపారంపర్యంగా జన్యు సంబంధమైన వ్యాధి. ఈ వ్యాధి వచ్చినవారు 50 సంవత్సరాల వరకు బ్రతుకుతారు. వీరు జీవితకాలం పెంచుకోవడానికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు అని తెలిపారు. కావున 0-40 సంవత్సరాలలోపు ఉన్న ఆదివాసి అందరూ రక్త పరీక్షలు చేయించుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం చివరన విద్యార్థులు అందరికీ రక్తపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎవరికైనా ఈ వ్యాధి లక్షణాలు పాజిటివ్ వస్తే వారికి ప్రభుత్వం వారు 10000 పెన్షన్ ఇస్తూ మంచి ఆహారం తీసుకునేందుకు ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో యూపీఎస్సీ సత్యనారాయణపురం వైద్యాధికారి డాక్టర్ దయాసాగర్, ప్రిన్సిపల్ రేఖ, డిప్యూటీ హెచ్ఈఓ రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## సఖీ కేంద్రంలో ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, పెన్ 2జూన్ 19 :** జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణలో జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను జిల్లా మహిళ శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి,ఆర్ యం ఓ.డాక్టర్ హేమలత,అర్బన్ తహశీల్దార్ హరిలతో కలసి సఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ఆములు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని పి డి ని ఆదేశించారు.వన్ స్టాప్ సెంటర్ (సఖీ కేంద్రం) లో ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,చట్ట ప్రకారంగా సఖీ కేంద్రం లో ఉన్న సిబ్బంది పనిచేయలని ఆదేశించారు. సఖీ కేంద్రంలో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, సఖీ కేంద్రానికి ఎలాంటి సమస్యల తో వచ్చే మహిళల కు సఖీ కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందింస్తున్నారని, సమస్యలతో సఖీ కేంద్రానికి వచ్చిన వారి పూర్తి వివరాలు మరియు మీరు వారికి ఎలాంటి సలహాలు అందజేస్తున్నారు,సఖీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలకు సంబంధించి నమోదు చేసిన రిజిస్ట్రార్లు ను పరిశీలించారు.చెక్ లిస్ట్,ఫైల్స్ మెయింటైన్స్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. 24 /7 గంటలు సఖీ కేంద్రంలో సేవలు అందుబాటులో ఉంటాయని,సఖీ కేంద్రానికి సమస్యలతో వచ్చే మహిళలకు కౌన్సిలింగ్,వైద్యసేవలు, న్యాయ సలహాలు,పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి,ఆపద నుండి ఆదుకోవడం,రక్షణ కల్పించడం వంటి అంశాలపై సమస్యలతో వచ్చిన మహిళలకు సేవలు అందించడం జరుగుతుందని,2006 నుండి జిల్లా లో గృహ హింస చట్టం క్రింద 1914 కేసులు నమోదు చేయడం జరిగిందని, అందులో 1290 కేసులు పరిష్కరం చేయడం జరిగిందని, 592 కేసులు కోర్టు విచారణలో ఉన్నాయని,32 కేసులు రక్షణ అధికారి విచారణలో ఉన్నాయని సఖి కేంద్ర మేనేజర్ శాంతామణి కలెకర్ గారికి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ యం ఓ పద్మజ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, డి సి పి ఓ మంజునాథ్, ఎస్పై భారతి, సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సిలర్ ఏ. నర్మద,డేటా ఎంట్రీ ఆపరేటర్ గీతమ్మ, హోంగార్డులు పి ఆర్ భారతి, షకీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.



## యోగ దైనందిక కార్యక్రమాల్లో ఒకటవ్వాలి



**తడ, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 19 :** తిరుపతి జిల్లా 11 అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా తడ మండలం పర్యాటక కేంద్రమైన బివిపాలెం వద్ద సుమారు 500 మందితో యోగ కార్యక్రమం జరిగింది. స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి, జిల్లా స్థాయి అధికారులు మరియు మండల స్థాయి అధికారులతో యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలుపెట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిక కార్యక్రమాలలో యోగను తప్పక అలవాటు చేసుకోవాలని, యోగ వలన మహిళలకు, పిల్లలకు, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని, ఆరోగ్య సమస్యలు దరి చేరవని తెలియజేశారు. ఈనెల 21వ తేదీ విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐదు లక్షల మంది చే జరిగే యోగ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు, మనిషి జీవనశైలిలో యోగను క్రమం తప్పకుండా చేస్తే ఆరోగ్య సమస్యల దరి చేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తుల సౌకర్యార్థం బస్సుల ఉచిత ట్రిప్పులు



(3వ పేజీ తరువాయి) బస్టాండ్ వద్దకు రాకుండా తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఈ ఆర్టీసీ బస్సులను ఎక్కడం ద్వారా నేరుగా తిరుపతికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఏ ప్రాంతంలో బస్సు ఎక్కినా తిరుమల నుండి తిరుపతికి మాత్రమే ఛార్జీలు ఉంటాయని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ సర్వీసులను భక్తులు వినియోగించుకోవాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్, టీటీడీ ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటరావు, డిప్యూటీ సీటీఎం విశ్వనాథ్, డిప్యూటీ సీఎంఈ, బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో కార్మికుల ఆరోగ్యం పదిలం

(3వ పేజీ తరువాయి) సిఫ్లాన్ డ్రగ్స్ సీనియర్ మేనేజర్ షేక్ మహ్మద్ ఇర్ఫాన్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, యోగా మాస్టర్స్ పతంజలి రవి, గోవిందరెడ్డి, గురురాజా, కృష్ణవేణి పాల్గొని యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించడం జరుగుతోందని, ప్రజలందరికి నిత్య జీవితంలో యోగా ఒక భాగం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్, ఈ రోజు యోగా జరగడానికి సహకరించిన పరిశ్రమల శాఖ అధికారికి ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసింది పాదయాత్రే.. పోరాటం కాదు..!

(3వ పేజీ తరువాయి) తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్డీటీ కోసం బైక్ ర్యాలీ చేపట్టామని, అయినా కేంద్రంలో కదలిక రాలేదన్నారు. అందుకే ఈనెల 4వ తేదీ నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాబలంతో పాదయాత్ర కొనసాగిందన్నారు. పాదయాత్ర ప్రారంభం అవగానే "పాదయాత్ర ముగిసేలోగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ వస్తుంది. రంగయ్యకు, కార్యకర్తల కాళ్లకు నొప్పులు వస్తాయి" అంటూ ప్రజాప్రతినిధులు వ్యంగ్యంగా మాట్లాడారని గుర్తు చేశారు. 16 రోజులు గడిచినా అతీగతీ లేదన్నారు. పాదయాత్ర ప్రారంభం సమయంలోనే రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరామని, అయినా స్పందించలేదన్నారు. విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తామని కోరితే పోలీస్ దొరలు అడ్డుకున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతల సమస్య రాకుండా ఊరు బయట బహిరంగ సభ పెట్టుకుంటామని చెప్పినా అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ సంస్థ సేవలు అందించిందని, ఏటా రూ.300 కోట్ల నిధులను ఖర్చు చేస్తోందని చెప్పారు. "55 ఏళ్లుగా ఆర్డీటీతో మనం సేవలు చేయించుకుని ఈ రోజు ఆ సంస్థకు కష్టం వస్తే ఊరుకుందామా? అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జిల్లానే మాకు కులం.. పేదవర్గాలే మా మతం. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మతం రంగు పూసి ఆర్డీటీని మూసివేయిస్తాం అంటే చూస్తూ ఊరుకోం. చంద్రబాబు చెబితే కేంద్రం వినదా? ప్రధాని, హోంమంత్రి పట్టించుకోరా? ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు చొరవచూపాలి. లేనిపక్షంలో వివిధ రూపాల్లో శాంతియుతమార్గంలోనే ముందుకెళ్తాం. ఈ రోజు ముగిసింది పాదయాత్ర మాత్రమే. మా పోరాటం కాదు..! కేంద్రం మెడలు వంచేలా ఆర్డీటీ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు.

## యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం..!!



(3వ పేజీ తరువాయి) ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న యోగా కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుముందు యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీఐ పిఆర్వో పద్మజ, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లాకు చెందిన అన్ని మీడియా మిత్రుల కుటుంబాలు సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభల కరపత్రాల పంపిణీ


**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19 :** పేదలు, కూలీలు, రైతులు సాధారణ ప్రజలకు హక్కుల కోసం 1925లో స్థాపించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని మండల ప్రధాన కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో దర్శి నియోజక వర్గంలో జూన్ 21,22,23, తేదీలలో 17వ జరగనున్న మహాసభల ప్రచారంలో భాగముగా చంద్రశేఖరపురం పట్టణంలోని ఎస్టి కాలనీల ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యస్ కే వై పెద మస్తాను మాట్లడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల భూమి భుక్తి వసతి వంటి మౌలిక అవసరాలను సాధించేందుకు సామాన్య ప్రజలతో కలిసి ఉద్యమించి, వ్యవసాయ కార్మికులకు భూమి పంపిణీ, భూసంస్కరణలు, కూలి పని వారికి కనీస వేతనం వంటి అంశాలపై సిపిఐ పార్టీ గట్టిగా అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేసారు మండలంలోని అనేక గ్రామాల్లో ఎంతో కాలం నుండి పేదల కలలుగా మిగిలిపోయిన సొంత ఇల్లు కలను నెరవేర్చేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు ఆనేక మంది ప్రజలు ఇల్లు లేక ఓకే ఇంట్లో ఎక్కువ కుటుంబాలు ఉండటంవల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, పేదలు ఇంటి స్థలాల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, కొంతమందికి స్థలాలు ఉన్న పట్టాలు ఇవ్వలేదని, అనేక కుటుంబాలు ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉండి అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో 2 సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలాలు అర్హులైన పేదలకు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైనప్పటికీ ఇంటి స్థలాలు మంజూరు చేయకపోవడంతో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే స్థలాల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి దర్శి లో నిర్వహించే జిల్లాస్థాయి మహాసభల గురించి వివరించారు. ప్రజలు మద్దతు ఇచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సహయ కార్యదర్శులు గువ్వల నరసింహులు, యస్ కె మౌలాలి, యన్ నారయణ,యన్ రాములు వెంకటస్వామి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం బట్టలు పంపిణీ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19 :** చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా కమిటీ వైస్ చైర్మన్ ధనెంకుల అరుణ అధ్యక్షతన యూనిఫాం బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, దర్శి ఆదినారాయణ, దనెంకుల మాలకొండయ్య,సుబ్బారాయుడు, దనెంకుల నాగరాజు, కందేర నాగశేషయ్య,కందేర నాగేశ్వరరావు,ఆర్ వెలుగొండయ్య,యం నాగార్జున, ఆర్ పవన్,ఉపాధ్యయబృందం,గ్రామ పెద్దలు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి గురించి ఉపాధ్యాయులు గ్రామస్తులతో చర్చించారు.

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ , జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 19 :** లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రియతమ రాహుల్ గాంధీ ,జన్మదిన వేడుకలను రేణిగుంట పట్టణం నందు రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్ ఏర్పాటు చేసినటువంటి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కుప్పం/పెన్ పవర్/జూన్ 19 :** ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ అన్నారు. బుధవారం కుప్పంలోని కడ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పింఛన్లు, భూమి సమస్యలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు తదితర ప్రజల అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగతా సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు. ప్రతి ఫిర్యాదుపై సమయానికి స్పందిస్తూ, ప్రజలకు న్యాయం చేయడమే కడ యొక్క ముఖ్య లక్ష్యం అని అధికారులు తెలిపారు.

## వైవీయూ దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల



**కడప వైవియూ పెన్ పవర్ జూన్ 19 :** యోగివేమన విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సీడీవోఈ) పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల ఫస్ట్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను డైరక్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి ఉప సంచాలకులు డాక్టర్ ఎం శ్రీధర్ బాబుతో కలిసి విడుదల చేశారు. గురువారం విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్‌లో ఫలితాలు విడుదల సందర్భంగా డైరెక్టర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ ఏడాది మార్చి 8 నుండి 13 వరకు నిర్వహించామన్నారు. వాటికి సంబంధించిన ఫలితాల ను వెల్లడించారు. మొత్తం 8 విభాగాలలో ఎకనామిక్స్ (88.8 శాతం),ఇంగ్లీష్ (96.6శాతం), హిస్టరీ (66.6 శాతం), మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం (100 శాతం) పొలిటికల్ సైన్స్ (100 శాతం), సైకాలజీ (100 శాతం), స్పెషల్ తెలుగు (86.3 శాతం) కామర్స్ (90.9 శాతం) ఫలితాలు వచ్చాయన్నారు. మొత్తం 144 మంది పరీక్షలు రాయగా అందులో 136 మంది ఉత్తీర్ణత సాధించారని ఇందులో 104 మంది ఫస్ట్ క్లాస్, 32 మంది సెకండ్ క్లాస్‌లో నిలిచారన్నారు. ఎనిమిది మంది మాత్రమే ఫెయిల్ అయ్యారని వివరించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం సిబ్బంది టి.చంద్రశేఖర్ రెడ్డి, కె.రాజశేఖర్, ఎస్. జబీబుల్లా, కె.కనకరత్నమ్మ పాల్గొన్నారు.

## భైరవకోనలో యోగాంధ్ర కార్యక్రమం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19 :** ఆరోగ్య జీవనశైలికి యోగాసనాలు ఎంతో మేలు చేస్తాయని శరీరానికి చికిత్స ఎంతో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాసనాలు సాధన చేస్తే శారీరిక మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి అన్నారు గురువారం చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన భైరవకోనలో భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలతో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాంధ్ర ప్రోగ్రాం ఇన్స్ట్రక్టర్ దర్శిగుంటపేట గ్రామమునకు చెందిన చంద్ర యోగాసనాలను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగాసనాల ద్వారా నాడీ మండలాల శుద్ధి శ్వాస నియంత్రణ రక్తప్రసరణ మెరుగుదలతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మధుమేహం రక్త పోటు గుండె సంబంధిత వ్యాధులకు నివారణగా యోగాసనాలు దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేర మామిడి మద్దతు ధరకు చర్యలు : జిల్లా కలెక్టర్





**గంగాధర నెల్లూరు పెన్ పవర్, జూన్ 19 :** తోతాపురి మామిడిపై మద్దతు ధరకన్నా తక్కువ చెల్లించేవారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. గురువారం గంగాధర నెల్లూరు లోని జైన్ ఫ్యాక్టరీ ని, గుడిపాల ఆర్ ఎమ్ ఎం ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి మామిడి కాయల కొనుగోలుపై పరిశ్రమ యాజమాన్యం, రైతులుతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేర తోతాపురి మామిడికాయలకు మద్దతు ధర చెల్లించాలని, ట్రేడర్లు, రైతులను ఇబ్బందికి గురి చేయవద్దని తెలిపారు. మద్దతు దరకంటే తక్కువ చెల్లిస్తే చర్యలు తీసుకుంటామన్నాడు. గుజు పరిశ్రమలకు మామిడికాయలను తెచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి. త్రాగునీరు, భోజనం, కల్పించాలని ఎమ్మార్వోలను, ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో మామిడి పంట ఉత్పత్తికన్నా ఎక్కువగా ఉన్న కారణంగా ప్యాకింగ్ మెటీరియల్ ను సమకూర్చుకుని ప్రాసెసింగ్ యూనిట్ల కెపాసిటీని పెంచుకోవాలని సూచించారు. మామిడి కాయలు కొనుగోలు చేసిన యాజమాన్యం సకాలంలో రైతులకు రావాల్సిన డబ్బులను అందించాలన్నారు.

ధరల విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలన్నారు. సీరియల్ నెంబర్ ప్రకారమే లోడ్ ఉన్న రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు టోకెన్ పద్ధతి కచ్చితంగా అమలు చేయుచున్నామని తెలిపారు.రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా చివరి కేజీ వరకు కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మండలాల్లో తహసీల్దార్లు, ఉద్యాన అధికారులు మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి అని సూచించారు.

### మహిళల రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం

# మహిళా కమిషన్ కృషి చేస్తుంది

### జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డా. అర్చన మంజుదార్




**తిరుపతి, పెన్ పవర్ జూన్ 19 :** మహిళల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదారి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరట్ లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్, మహిళా జన్ సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్ పి హర్ష వర్ధన్ రాజు.. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మహిళల భద్రత, వారి హక్కుల ను కాపాడడం గురించి మాట్లాడుతూ.. మహిళలు రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాధితులు ఏ సమయంలోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. జిల్లాలో మహిళలకు సంబంధించిన కేసును పరిష్కరించడానికి ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సంభందించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈరోజు జాతీయ మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్‌కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకొని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. జిల్లాలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మహిళా కమిషన్ అప్పటికప్పుడే స్పందిస్తుందని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఏ సమయంలో అయినా హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా తెలపవచ్చని, ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తరపున అడ్మినిస్ట్రేషన్, పోలీస్ శాఖ టేక్ అప్ చేసి విచారణ చేయడం జరుగుతుందని అందరికీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్ గా తీసుకొని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. కంప్లైంట్ చేసిన వారు, రెస్పాండెన్స్ వారి సమస్యలను నేరుగా తెలుపవచ్చు అన్నారు. జాతీయ కమిషన్, బృందం సమస్యలను విని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా సమస్యలను పరిష్కరించాలి అనే దిశగా అర్జీలదారులకు పరిష్కారం చూపుతారని అలాగే వారికి తొందరగా న్యాయం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం,కడప జిల్లాల పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోఖాయ బేగం మెంబర్, అడ్వకేట్‌లు కంచి శ్యామల,కోమలాదేవి శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంత బాయి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా నిర్మూలనపై అవగాహన






**పలమనేరు జూన్ 19, (పెన్ పవర్) :** గంగవరం మండలంలోని గంగవరం, పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం సికిల్ సెల్ అనీమియా నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని వైద్యులు శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో సికిల్ సెల్ అనీమియా అంటే ఏమిటి వ్యాధి లక్షణాలు నిర్ధారణ పరీక్షలు, ఎవరు పరీక్షించుకోవాలి మరియు సికిల్ సెల్ అనీమియా చికిత్స గురించి అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గంగవరం నందు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వెంకట్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ వ్యాధి రక్తకణాలకు సంబంధించిన వ్యాధి మరియు తల్లిదండ్రుల నుంచి సంక్రమిస్తుందని, దీని వలన రక్తకణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని అన్నారు.వ్యాధి లక్షణాలు రక్త కణాల సంఖ్య తగ్గిపోతుందని, కళ్ళు పసుపు రంగులోకి మారుతుందని, తీవ్రమైన కీళ్లనొప్పులు, ఒళ్ళు నొప్పులు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచుగా రావడం,అంటు వ్యాధులు వస్తాయని గర్భనిర్ధారణ సమయంలో సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.పై తెలిపిన వ్యాధి లక్షణాలు ఉన్నవారికి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేస్తారన్నారు. ఈ వ్యాధికి వైద్యం కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చేస్తూ, మందులు సరఫరా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లహరి,సిహెచ్ఓ మనోరమదేవి, సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దర్శిలో జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**పామూరు, పెన్ పవర్, జూన్19 :** ఈనెల 21 22 23 తేదీలలో దర్శి పట్టణంలో జరుగు ప్రకాశం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ లో జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ వెనుక పడ్డ ప్రకాశం జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరసాలన్నారు. కనిగిరి నిమ్జ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ప్రత్యక్షంగా పరోక్షముగా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలను కల్పించాలన్నారు. పశ్చిమ ప్రాంతం సాగుకు, త్రాగుకు నీరు లేక నిత్యం కరువు తో పండించిన గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని వ్యవసాయం వదులుకొని కూలిపనులకు దూరప్రాంతాలకు వలసలుపోతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఎన్నికల వాగ్దానంగా మిగిలిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేసి నీరు ఇస్తామన్ననారు. ఇంత వరకు దాని ఊసే లేదు బడ్జెట్ లో 4వేల కోట్లు కేటాయించి పనులు పూర్తి చేయాలని సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు చేసి ప్రభుత్వానికి తెలిపిన ఆలోచించకుండా కాలాయపనచేస్తూన్నారని విమర్శించారు.





తిరుమల తిరుపతి దేవస్థానంలో ముగిసిన శ్రీ సుందరరాజస్వామివారి అవతారోత్సవాలు

## తీవ్ర వివాదాలకు దారితీస్తున్న దారికి అడ్డంగా కట్టిన గోడ వివాదం

### ఎటు తేల్చని సంబంధిత అధికారులు



**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 19 :** పెళ్లకూరు మండలంలోని శిరసనంబేడు గ్రామపంచాయతీ నందు గత వారం రోజులుగా రహదారికి అడ్డంగా గోడ నిర్మాణం పై రాజకీయపరంగానూ గ్రామ ప్రజల మధ్య పెద్ద వివాదం జరుగుతుంది. ఆ రహదారి గుండా ప్రయాణించే అమ్మన్ ట్రే కర్మాగారం, క్రషర్ మొదలైన వాహనాలు అనుమతులకు మించిన టన్నేజీలతో రాత్రి పగలు తేడా లేకుండా ప్రయాణించడం వలన గ్రామ ప్రజలకు సౌండ్ పొల్యూషన్ తో పాటు, రోడ్డుమీద ఉన్న దుమ్ము ఇళ్లల్లోకి ,షాపులోకి వెళ్లడం, వాహనాల పొగ ఎక్కువగా వెళ్లడం వలన, మరియు ఉదయం 7:30 గంటల టైమ్ నుండి వీధులలో పాఠశాలలకు నడిచి వెళ్లే పిల్లలకు, స్కూల్ వాహనాలకు, వ్యవసాయ పరికరాలు తీసుకువెళ్లే వాహనాలకు ఈ భారీ వాహనాల వల్ల చాలా ఇబ్బందిగా ఉందని, ఎక్కువ బరువు కలిగిన వాహనాలు రావడం వల్ల రహదారులు దెబ్బతింటాయని గ్రామస్తులు ఈరోజు ఉదయం వాహనాలను అడ్డుకున్నారు. రోడ్డుకి అడ్డంగా గోడ నిర్మించినాడన్న వేలూరు ముళ్ల మురళీకృష్ణారెడ్డిని పెన్ పవర్ ప్రతినిధి వివరణ కోరగా సర్వే నంబర్ 149 -3 నందు 1 ఎకరా 95 సెంట్లు భూమి మా పిత్రార్జితం అని ఫ్యాక్టరీ నిర్మాణం సమయంలో హైవే పనులు జరుగుతున్న సమయంలో ఈ రెండుకంపెల మేనేజర్లు మా దగ్గరకు వచ్చి లోకల్ గా అర్హత కలిగిన వాళ్లకి ఉద్యోగాలు ఇస్తామని యాజమాన్యంతో మాట్లాడి రోడ్డుకి ఇచ్చిన భూమికి కాంపన్సేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో సర్దుకుపోయి నేను టిడిపి నాయకుడిని అయినందువల్ల ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సంవత్సరాలు తరబడి దారి ఇవ్వడం జరిగినది కానీ కంపెనీ నామ్స్ ప్రకారం కూడ లోకల్ వారికి ఉద్యోగాలు కల్పించలేదు మాకు భూమికి ఇస్తామన్న వాల్యూ ఇవ్వలేదు అందువలన ఇది ఉమ్మడి కుటుంబ ఆస్తి అయినందువలన కుటుంబ సభ్యులు ఒప్పుకోక అడ్డగించడం జరిగింది.

## ఘనంగా రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు





**తిరుపతి/పెన్ పవర్/జూన్ 19 :** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భారతదేశ పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా గౌడపేరు చిట్టబాబు మాట్లాడుతూ భారతదేశ సమగ్ర అభివృద్ధికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతైనా అవసరమని అన్నారు. జీవితంలో ఊహించని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మేరు శిఖరంలా నిలబడ్డారని కొనియాడారు. దేశ సమగ్రత, సమైక్యతతో పాటుగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు పేద, బడుగు, బలహీన వర్గాలకు అందాలంటే అది రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్లు దేశ అభ్యున్నతికి ప్రగతికి దోహదపడే శక్తి సామర్థ్యాలు కడిగి ఉండాలని ఆకాంక్షించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వానికి దేశ ప్రజలు ముఖ్యంగా మేధావులు, విద్యార్థులు, యువత అండగా నిలవాలని పిలుపునిచ్చారు. లౌకిక భారత దేశంలో మతోన్మాద శక్తులకు స్థానం లేదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే దిశగా రాహుల్ గాంధీ చేస్తున్న ప్రయత్నానికి యావత్ ప్రజలు అండగా నిలవాలని తెలియజేశారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మరియు భారత్ జోడో న్యాయ్ యాత్రలను నిర్వహించి దేశ ప్రజలను ఒక్క తాటిపైకి తెచ్చారని తెలిపారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచి ప్రతిపక్ష నాయకుడిగా నామినేట్ అయ్యారని దేశం కోసం ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి, విద్య, ఉపాధి మరియు మహిళా సాధికారత వంటి అంశాలపై దృష్టి సారించి ఆదిశగా ప్రజలను చైతన్య వంతం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో యవతను భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. డిసీసీ ఉపాధ్యక్షుడు కళందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించిన రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో 20 శాతం పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 6,000 చొప్పున హామీ ఇస్తున్న కనీస ఆదాయ హామీ పథకాన్ని ప్రకటించారని తెలిజేశారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న కృతనిశ్చయంతో ఉన్నారని ఆయనకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి సుప్రజ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, శివకుమార్, రెడ్డిపల్లి రమేష్, కార్యదర్శి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి తవన్ కళ్యాణ్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు సలీముల్లా, కార్యవర్గ సభ్యుడు ఎం వాసు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారులుగా కాబడిన రైతులకు సంక్షేమ పథకాలు

### పట్టాదారు పాస్ పుస్తకాలు, అన్నదాత సుఖీభవ... కడప జాయింట్ కలెక్టర్



**వైఎస్ఆర్ కడప, పెన్ పవర్ జూన్ 19 :** రాష్ట్రంలో రీసర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు జాయింట్ పట్టా దారులుగా నమోదు కాబడి యున్న రైతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం" మొదలైన పథకములను పొందుటలో ఎదురు కొనుచున్న ఇబ్బందులు తొలగించుటకు గాను ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ ను చేపట్టినదని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి గాను. రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ.500 రుసుముకు మినహాయింపు ఇచ్చి కేవలము నామ మాత్రపు ధరఖాస్తు రుసుము రూ.50 సంబందిత గ్రామ సచివాలయంలలో చెల్లించిన యెడల , జాయింట్ పట్టా దారుల భూములను ఉచితముగా సబ్ డివిజన్ చేయబడును. ఈ ఉచిత సేవ సదవకాశము ఈ జూన్ 30వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకొన్న వారికి మాత్రమేనని జిల్లా జాయింట్ కలెక్టర్ వారు ఓ ప్రకటనలో తెలిపారు.

## కడప వేదికగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు



**కడప పెన్ పవర్ జూన్ 19 :** రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరమ్ రాష్ట్ర ప్లినరీ సమావేశాలు కడప వేదిక గా,ఆగష్టు 23,24తేదీలలో జరుగుతున్నాయని, జయప్రదం చేయాలనీ ఆర్ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ కోరారు. గురువారం ఎస్కెయు లో ఆర్ఎస్ఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలని ఏమాత్రం పాటించకుండా కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్ లు, అడ్మిషన్స్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ అంటూ కొట్లాది రూపాయల వ్యాపారం శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు చేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల పేరుతో భారీ దోపిడీ చేస్తున్నాయనారు. దీనిపై ఆర్ ఎస్ ఎఫ్ పోరాటబాట పెట్టానుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల కు, జూనియర్ కాలేజీ లు, పోలిటెక్నిక్, డిగ్రీ కాలేజీ లకు నిధులు కేటాయించాలని, ఖాళీగా వున్నా పోస్టులని భర్తీ చేయాలనీ, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కటించాలని, ప్రధానంగా యూనివర్సిటీ లల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి వర్సిటీ లల్లో పరిశోధనలను పెంచే విధంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లకు నిధులు కేటాయించాలి ఆర్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు... రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య పరిరక్షణ ధ్యేయంగా ఆర్ఎస్ఎఫ్ కీలకంగా ఉద్యమించేందుకు ఆగష్టు 23,24 వ తేదీలో జరగబోయే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలలో కార్యక్రమాల సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు మండ్ల రమేష్, నాయకులు మంద విజయ్, బంగారు తిరుపత్తయ్య, కే. ఓబులేసు, RSF SKU నాయకులు శివ, వీర, సురేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల విక్రేతలపై మున్సిపల్ అధికారుల రైడ్



**పలమనేరు జూన్ 19, (పెన్ పవర్) :** మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం పలమనేరు పట్టణంలోని హొటల్స్, చికెన్ సెంటర్స్ నందు క్లీనింగ్ మరియు ప్లాస్టిక్ పైన రైడ్ చేసి 10 షాపులకు రూ. 5వేలు ఫైన్ వెయ్యడం జరిగిందని శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, ఎవరైనా తీసుకొని వెళ్లినా, అటువంటి వారిపై చర్యలు తప్పని అధికారులు హెచ్చరించారు. ఇందులో సచివాలయం సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గండి శ్రీ వీరాంజనేయ స్వామి క్షేత్ర దర్శనంలో కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి



**వేంపల్లి పెన్ పవర్ జూన్ 19 :** గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారు... తర్వాత స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి...వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో 95 శాతం పనులు పూర్తయ్యాయని..కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా 5 శాతం పనులు కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## కడప గువ్వలచెరువు ఘాట్ లో బస్సు ప్రమాదం అభయ హస్త ఆంజనేయ స్వామి అభయం



**కడప పెన్ పవర్ జూన్ 19 :** గువ్వలచెరువు ఘాట్ రోడ్డులోని గుడి వద్ద జగన్ ప్రైవేట్ ట్రావెల్స్ కి చెందిన బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన కలకలం చోటు చేసినది.ఘటన సమయంలో బస్సులో ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. గాయపడిన వారి సంఖ్య ఇంకా తేలాల్సి ఉంది. స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. పోలీసులు, 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదకర గాయాలు ఎవరికి తగల లేదు ..పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## విద్యార్థికి చదువుకి సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 19 :** ఒంగోలులోని బండ్లమిట్లకు చెందిన విద్యార్థి సలాం పై చదువులకు కోసం సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 31,000 లు ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణ అందజేశారు. ఎన్.ఆర్.ఐ నరేష్ కుమార్ మద్ది సహకారంతో ఈ సాయం అందజేశారు. విద్యార్థి నూతన వస్త్రాల కోసం 1500 రూపాయలను సహాయం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ షేక్. సర్దార్ భాష పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల, పెన్ పవర్ జూన్ 19 :** ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు. యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# కడప నగరం ప్రజాసేవలో నేత్ర వాహనం

### సైబర్ నేరాలపై అప్రమత్తమంగా ఉండాలని నగరంలోని ప్రజలకు అవగాహన : కడప ఎస్పీ ఈ.జీ.అశోక్ కుమార్







**కడప పెన్ పవర్ జూన్ 19 :** ప్రతిరోజు కడప నగరం లో వివిధ కూడళ్లలో ప్రజా సేవలో నేత్ర వాహనం దర్శనంతో సైబర్ నేరాలపై అవగాహన అదేవిధంగా దొంగల్లో గుబులు... ముందుగా మహిళలు, చిన్నారులు వాహనదారులు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంతో ... పోలీస్ నేత్రా వాహనం చూసిన వెంటనే దొంగల్లో , నేరాలు చేసేవారిలో భయం, లైసెన్స్ లేని వారు, చిన్నారులు, త్రిబుల్ రైడింగ్, దొంగల ముఠాకు, నేర చరిత్ర కలిగిన వారికి ఒకంత మన నేత్ర వాహనాన్ని చూడగానే ఎక్కడి దొంగలు అక్కడే.. పరార్.. ఆ విధంగా నేత్ర వాహనం కడప నగరంలో కొంతవరకు దొంగల బెడద, నేర చరిత్ర, కాస్తంత తగ్గుముఖం పడిందని ప్రజలు చెప్పుకుంటున్నారని చెప్పవచ్చు. డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల కూడా వేగంగా పెరుగుతున్నాయని కడప ఎస్పీ ఈ. జీ.అశోక్ కుమార్ అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, సోషల్ మీడియా ఖాతాలపై సైబర్ దాడులు జరగడం అనేది నేడు సర్వసాధారణంగా మారిందన్నారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ ల వినియోగం పెరగడంతో సోషల్ మీడియా ఖాతాలకు (ఉదా: వాట్సాప్, టెలిగ్రామ్ తదితర....) తెలియని మొబైల్ ఫోన్ నంబర్లు మరియు గ్రూపుల నుండి ఫైల్స్ తరచుగా వస్తున్నాయన్నారు. కొన్ని ఫైల్స్‌లో మాల్వేర్, స్పైవేర్ ,లేదా ట్రోజన్, కోడ్‌లు ఉంటున్నాయన్నారు. యూజర్ తెలియకుండా ఫైల్స్‌ను క్లిక్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, పాస్వర్డ్స్, కాంటాక్ట్స్, మెసేజ్‌లు, గ్యాలరీ ఫైల్స్ వంటి వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతిలో పడతాయన్నారు. వాళ్ళు ఒకే ఒక్క క్లిక్ తో ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని ఖాళీ చేయడంతో పాటుగా మొబైల్లో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా బ్లాక్ మెయిలింగులకు దిగుతారన్నారు. వాస్తవ సంఘటన: ఇటీవల సత్యసాయి జిల్లా కనగానిపల్లి ప్రాంతానికి చెందిన ఒక రైతు వాట్సప్ కు కేంద్ర ప్రభుత్వ పథకం అయిన PM Kissan Yojana పేరుతో నకిలీ APK ఫైలు రాగా ఆ రైతు దానిని అధికారిక యాప్ గా భావించి డౌన్లోడ్ చేయడంతో ఆ రైతు యొక్క SBI బ్యాంకు ఖాతా నుండి 94,000 రూపాయలు సైబర్ నేరగాళ్లు కాజేయడం జరిగిందన్నారు.

**హానికరమైన ఏ పీ కె ఫైలు యొక్క దశలవారీ పని తీరు :** డౌన్‌లోడ్, ఇంటర్ నెట్ ద్వారా హానికరమైన యాప్ డౌన్‌లోడ్. ఇన్‌స్టలేషన్, యాప్ ఇన్‌స్టలేషన్, యాక్టివేషన్, యాప్‌ను ఇన్‌స్టలేషన్ చేసిన వెంటనే యాక్టివేషన్ ప్రక్రియ ప్రారంభమై, యాప్‌లో దాగి ఉన్న వైరస్ లేదా హానికర కోడ్ పనిచేయడం మొదలవుతుంది. సమాచారం దొంగతనం, బ్యాంకింగ్ సమాచారం (లాగిన్ వివరాలు, ఖాతా నంబర్లు), వ్యక్తిగత వివరాలు (పేరు, చిరునామా, ఫోన్ నంబర్, ఆధార్), కీ లాగింగ్ (టైప్ చేసిన మాటలు/పాస్వర్డ్‌లు), ఓటీపీలు ఉన్న సందేశాలు సైబర్ నేరగాళ్లు కాజేస్తారు. మోసాలు మరియు దొంగతనం, చోరీ చేసిన డేటా ఆధారంగా అక్రమ లావాదేవీలు, మన పేరుతో బ్యాంకు ఖాతాలు తెరవడం, లోన్‌లు, బెదిరింపులు మరియు బ్లాకు మెయిలింగులు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కోసం నేత్ర వాహనాల ద్వారా కడప నగరంలో అవగాహన చేయడం జరుగుతుంది. ప్రమాదకర ఏ పి కే ఫైల్స్ ను డౌన్‌లోడ్ చేయవద్దు. గూగుల్ ప్లే స్టోర్ నుండి మాత్రమే యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ అనుమతులను పూర్తిగా పరిశీలించడం. ఒక యాప్‌కు అవసరం లేని పర్మిషన్‌లు (ఉదా: క్యాలిక్యులేటర్ యాప్ కెమెరా అనుమతులు కోరడం) ఉంటే ఆ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు. ఆధునిక యాంటీ వైరస్/మొబైల్ సెక్యూరిటీ అప్లికేషన్‌లను ఇన్బాల్ చేసుకోవడం. యాంటీ వైరస్ యాప్‌లను తమ మొబైల్ లో ఇన్ స్టాల్ చేసుకోవడం. బ్యాంకింగ్ యాప్‌లు ఉపయోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, అధికారిక బ్యాంకింగ్ యాప్ లతో మాత్రమే లావాదేవీలు జరపడం. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండి, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, అపరచితుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు స్పందించకుండా ఉండటం, బ్యాంకింగ్ లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండా అప్రమత్తతతో వ్యవహరిస్తేనే సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని కడప ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ అన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారినపడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలని నేత్ర అవగాహన ద్వారా తెలియజేశారు.

# నేడు 5 వేల మందితో యోగా సాధన - జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19 :** ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మినీ స్టేడియం ను సందర్శించి ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుమారు 5 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు యోగ కార్యక్రమానికి హాజరగుచున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమం ఏర్పాట్లను, ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనుచున్నారని, అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు ఈ యోగ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. మన జిల్లాలో 11 లక్షల మంది ప్రజలు రిజిస్ట్రేషన్ అయివున్నారని, 6458 ప్రదేశాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు పెద్ద ఎత్తున 21 న జరిగే అంతర్జాతీయ

## కదిలేదే లేదు.... శ్రీరామ్ చిట్స్ & లోన్స్ దౌర్జన్యాలు, ఆగడాలు.. బెంబేలెత్తుతున్న, మనస్థాపనతో లోన్ బాధితుడు



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 19 :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం సమీపంలో బుధవారం నాడు టిఫిన్ సెంటర్ ను నడుపుతున్న ఓ వ్యాపారిని దగ్గరికి వచ్చి లోన్ కట్టవలసిందిగా దౌర్జన్యం చేసిన శ్రీరామ్ చిట్స్ డి యమ్ జై కృష్ణ వాళ్లు చాలా సంవత్సరాలుగా లోన్ తీసుకుంటామని ఎప్పుడు ఆగకుండా కట్టమని ప్రస్తుతానికి నాకు ఆరోగ్యం బాగాలేక మూడు నెలలుగా టిఫిన్ సెంటర్ పెట్టడం లేదు పది రోజులు గడువిస్తే పూర్తిగా కడుతానని తెలియపరచగా దీనికి అంగీకరించిన శ్రీరామ్ చిట్స్ డి యమ్ జై కృష్ణ టిఫిన్ సెంటర్ వద్దకు వచ్చి దౌర్జన్యం చేస్తూ లోన్ కట్టకపోతే ఇక్కడినుండి కదిలేదే లేదు వ్యాపారం చేసుకుంటున్న వారి ముందర అసభ్యకరంగా మాట్లాడ డానికి వారి మనోభావాలు దెబ్బతిని ఆ వ్యాపారిని భర్త శ్రీను గన్నేరు పప్పును తిని ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. అతని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స పొందుతున్నాడు.ఇలాంటి ఫైనాన్స్ వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను బాధితులు కోరుకుంటున్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై సమీక్ష




**కర్నూలు, పెన్ పవర్ జూన్ 19 :** రాష్ట్ర సచివాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నెలవల సారద్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే విజయ శ్రీ కృషి

### టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 19 :** తన తండ్రి మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో ఆయన అందిస్తున్న సూచనలు,సలహాల తోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ల సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వర్ణకెరటాలు ప్రతినిధితో మాట్లాడారు.ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇప్పటికే 251 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారని తెలియజేశారు. నియోజకవర్గ తొలి మహిళ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తన తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో నడుస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమానికి బాటలు వేస్తున్నారని కొనియాడారు.ఏడాది పాలనలో నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి పనిలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజయం సాధించారని తెలిపారు. సూళ్లూరుపేట పట్టణంలో జరిగిన పక్షుల పండుగ తోపాటు నాయుడుపేట స్వర్ణముఖి నది ఏటి పండుగలను విజయవంతంగా నిర్వహించారు అని తెలిపారు. అలాగే 8 ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన శ్రీ హజరత్ అమీర్ షావలి గందోత్సవాన్ని ఇరు వర్గాలతో చర్చించి తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉరుసు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పట్టణ ప్రజలను అబ్బుర పరిచారని అన్నారు.అలాగే ఈనెల 21వ తేదీ జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయడం కోసం అధికారులను సమయత్వం చేస్తూ నియోజకవర్గంలోని పలుచోట్ల యోగా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు.నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రతి శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించి, తనకు అందిన సమస్యల అర్జీలను అధికారుల దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకోవడం కోసం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట,గుడ్ మార్నింగ్ నాయుడుపేట కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచిస్తున్నారని,మహిళా ఎమ్మెల్యేగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకొని అక్కడకక్కడే పరిష్కరించేలా అధికారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తండ్రి బాటలో నడుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూటమి నాయకులందరినీ కలుపుకొని పోతూ... వారందరి సహకారంతో సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తెలిసిందేందుకు తన వంతు కృషి చేస్తున్నారని టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి తెలియజేశారు.

## స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

### నిబంధనల ప్రకారం అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు

**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 19 :** ప్రైవేటు పాఠశాలలు, కళాశాల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులకు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను పెట్టుకోవాలన్నారు. బస్సులు కండీషన్, టైర్లు, హెడ్ లైట్లు బాగుండాలనీ తెలిపారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్, పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్ని మాపక రక్షణ పరికరాలు లేకపోతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరగదన్నారు. స్కూల్ యాజమాన్యాలు వారి బస్సులకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ చేయించుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ‘థగ్ లైఫ్’కు మేం సపోర్ట్ చేస్తాం.. సుప్రీంకు తెలిపిన కర్ణాటక ప్రభుత్వం



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ నటించి, నిర్మించిన రీసెంట్ మూవీ ‘థగ్ లైఫ్’. ఈ మూవీని కర్ణాటకలోని థియేటర్లలో ప్రదర్శించకపోవడంపై సుప్రీంకోర్టు.. కర్ణాటక ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించిన విషయం తెలిసిందే. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని సూచించినందుకు కర్ణాటక హైకోర్టును కూడా తప్పుబట్టింది. సెన్సార్ బోర్డు అనుమతి పొందిన ఏ సినిమానైనా రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేయాల్సిందేనని జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంపై కర్నాటక ప్రభుత్వం స్పందన తెలపాలని ఆదేశిస్తూ.. ఒక రోజు టైం ఇచ్చింది. నేడు గురువారం (జూన్19న) ‘థగ్ లైఫ్’ అనధికారిక బ్యాన్‌కు సంబంధించిన పిల్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్?లతో కూడిన ధర్మాసనం ఈ వివాదాన్ని నేడు ముగించింది. థగ్ లైఫ్ స్క్రీనింగ్‌కు ఎట్టకేలకు రక్షణ కల్పిస్తామని కర్ణాటక ప్రభుత్వం నుంచి హామీ లభించింది. ఈమేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం నేడు సుప్రీంకోర్టుకు వెల్లడించింది. దీంతో థగ్ లైఫ్ కన్నడ నాట ఎలాంటి రెస్పాన్స్ దక్కించుకుంటుందో అనే ఆసక్తి నెలకొంది. మధ్యాహ్నం కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలిస్తూ.. సినిమా రిలీజ్ పై నెలకొన్న బెదిరింపులను, అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడం మీ బాధ్యత అని సూచనలు ఇచ్చింది. తరచూ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పలు సంఘాలు ఆందోళనలు చేయడంతో కళాసృష్టి నిలిచిపోతోందని గుర్తుచేసింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ డిమాండ్? చేస్తూ హైకోర్టు ఇటీవల చేసిన వ్యాఖ్యలను కూడా సుప్రీం విమర్శించింది.

**అసలేం జరిగిందంటే:**

‘థగ్ లైఫ్’మూవీ జూన్ 5న కర్ణాటకలో విడుదల కావాల్సి ఉంది. కానీ కన్నడ భాష “తమిళం నుండి పుట్టింది” అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యతో వివాదంలో చిక్కుకుంది. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్య, ముఖ్యంగా కన్నడ అనుకూల వర్గాలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. పలు సంఘాలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. కానీ కమల్ హాసన్ దానికి అంగీకరించలేదు. తన వ్యాఖ్యను తప్పుగా అర్థం చేసుకున్నారని మరియు తాను కన్నడ భాషను గౌరవిస్తానని ఆయన అన్నారు. హైకోర్టు కూడా కమల్ కామెంట్స్ ను తప్పుబడుతూ.. క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేసింది.

ఇక కర్ణాటక ప్రభుత్వం‘థగ్ లైఫ్’మూవీ బ్యాన్ చేయడంపై కమల్ హాసన్ సుప్రీంకోర్టు వెళ్లాడు. ఈ మూవీ స్క్రీనింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని.. బెంగళూరుకు చెందిన ఎం.మహేష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీం కోర్టు కర్ణాటక ప్రభుత్వాన్ని మందలిస్తూ.. రిలీజ్ కు పర్మిషన్ ఇచ్చింది.

## మిస్సైల్లను చూసాం.. చావు ఖాయం అనుకున్నాం.. ఇరాన్ విధ్వంసంపై ఇండియన్ స్టూడెంట్స్ రియాక్షన్..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ముదురుతున్న క్రమంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధులో భాగంగా తొలివిడత 110 మంది భారతీయ భారతీయ విద్యార్థులు ఇండియాకు తిరిగొచ్చిన సంగతి తెలిసిందే. గురువారం ( జూన్ 19 ) తెల్లవారుజామున దేశ రాజధాని ఢిల్లీలో ల్యాండ్ అయిన ఈ విమానంలో విద్యార్థులు క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఇరాన్ లో తమ భయానక అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఆకాశంలో మిస్సైళ్ళను చూశామని.. పరిసర ప్రాంతాల్లో బాంబుల శబ్దం విని వణికిపోయామని అన్నారు. చావు ఖాయమని అనుకున్నామని.. ఆ విధ్వంసాన్ని తలచుకుంటే ఇప్పటికీ భయంతో వణుకుపుడుతోందని అన్నారు స్టూడెంట్స్. క్షిపణులను కళ్లారా చూశామని.. బాంబు శబ్దాలు విని వణికిపోయామని అన్నారు. దాడుల సమయంలో తాము ఉన్న బిల్డింగులు కూడా కదిలాయని అన్నారు స్టూడెంట్స్. ఈ పరిస్థితి ఏ ఒక్కరికి రాకూడదని అన్నారు. ఇండియాకు తిరిగి వస్తామో లేదోనని బయపడ్డామని అన్నారు. ఇరాన్ లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. తమను త్వరగా ఇండియాకు తీసుకొచ్చిన భారత ప్రభుత్వానికి, ఇండియన్ ఎంబసీకి రుణపడి ఉంటామని అన్నారు స్టూడెంట్స్.ఇదిలా ఉండగా.. ఇరాన్ అణ్వాయుధ దేశంగా మారేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? స్పష్టం చేశారు. ఈ విషయంలో మొండిపట్టుదల వీడి సరెండర్ కావాలని ఇరాన్ సుప్రీం లీడర్? అయతుల్లా అలీ ఖమేనిని హెచ్చరించారు. బేషరతుగా లొంగిపోయి అణ్వాయుధాలు తయారుచేయబోమని ఒప్పందం కుదుర్చుకోవాలని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలంటే అణ్వాయుధాల గురించి మర్చిపోవాల్సిందేనన్నారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, ఆయనను వెతికి మరీ చంపగలమని ట్రూత్ సోషల్?లో ట్రంప్ పేర్కొన్నారు. ఖమేనీ మొండి వైఖరికి ఇరాన్ ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని చెప్పారు. టెహ్రాన్? లో మరింత తీవ్ర దాడులు జరుగుతాయని, ఆ ప్రాంతాన్ని వదిలి దూరంగా వెళ్లిపోవాలని ఇరాన్ ప్రజలకు ట్రంప్ సూచించారు.

# విడాకులకు బ్రేక్: కుదిరిన పాకెట్ మనీ అగ్రిమెంట్, నెలకు రూ.15వేలు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో యువతకు సహనం చాలా తక్కువగా ఉంటోంది. అందుకే పెళ్లైన కొన్ని నెలలకే వారి జీవితాల్లో కలహాలు ఏర్పడుతూ కాపురం చేయలేమంటూ విడిపోతున్నారు. ఇంట్లో తల్లిదండ్రుల నుంచి కోర్టులు వరకు జంటలు విడిపోకుండా వారికి కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రమే వివాహ సంబంధాలను కాపాడగలుగుతున్నారు. అయితే ఇటీవల అర్థాంతరంగా ముగియాల్సిన ఒక ప్రేమ జంట వైవాహిక జీవితాన్ని వారు తిరిగికొనసాగించటానికి అంగీకరించటంపై సుప్రీం కోర్టు కూడా సంతోషం వ్యక్తం చేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో ముంబై, జౌన్ పూర్ ప్రాంతాలకు చెందిన ప్రేమ జంట వివాహం చేసుకుంది. అంతే పెళ్లైన నాలుగు నెలలకే వారి కాపురంలో వచ్చిన కలహాలు వారిని విడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో వారు ఒకరిపై మరొకరు కేసులు కూడా పెట్టుకున్నారు. చివరికి వ్యవహారం సుప్రీం కోర్టు దాకా వెళ్లింది. వారి కేసు విన్న న్యాయమూర్తి కూడా వారిద్దరు కలిసుండటం కష్టమని అర్థం చేసుకున్నారు. కేసును సాగతీయటం కంటే ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోవటం మంచిదని సూచించారు.అయితే కేసును మధ్యవర్థిత్వానికి పంపిన కొన్ని నెలలకే ఆశ్చర్యకరమైన అంగీకారం వారిద్దరి నుంచి రావటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈసారి విడాకులకు బదులు వారిద్దరూ అంగీకరించిన ఒక అగ్రిమెంట్ కోర్టు ముందుకు వచ్చింది. అగ్రిమెంట్ ప్రకారం భర్త ప్రతినెల భార్యకు ఖర్చులకోసం రూ.15వేల యూపీఐ పేమెంట్ చేసేందుకు అంగీకరించారు. అలాగే ఇంటి పని, వంట పని చేసేందుకు సహాయకురాలిని ఏర్పాటుకు కూడా వారు అంగీకరించారు. ఇదే క్రమంలో ఇద్దరి ఫ్యామిలీలు జంటను సంతోషంగా ఉంచేందుకు వారికి ఏకాంత సమయాన్ని అందించాలని, వారి మధ్య బంధం బలపడేందుకు అది దోహదపడుతుందని భావించారు.

అలాగే ఇప్పటి వరకు ఒకరిపై మరొకరు పెట్టుకున్న అన్ని కేసులను వెనక్కి తీసుకోవాలని, ఇప్పటి వరకు జరిగినదంతా మరచిపోయి ముందుకు సాగాలని ఇరు కుటుంబాలు నిర్ణయించాయి.

మైత్త్రానికి విడాకుల వరకు వెళ్లిన ప్రేమ జంట వైవాహిక జీవితం చివరికి వారు కూర్చుని మాట్లాడుకోవటం వల్ల తిరిగి చిగురించింది. వారి బంధం బలపడేందుకు కుటుంబం కూడా సహకారం అందించటానికి ముందుకు రావటం సమస్యను సులువుగా పరిష్కరించగలిగింది. జంట తీసుకున్న నిర్ణయంపై జస్టిస్ పార్థివాలా బెంచ్ కూడా హర్షం వ్యక్తం చేసింది.

# ఆ వ్యాపారంపై రూ.8వేల కోట్లు కుమ్మరిస్తున్న అంబానీ.. పీక్స్‌కి పోటీ..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోనే కాక ఆసియాలో అత్యంత సంపన్న వ్యాపావేత్తగా కొనసాగుతున్న ముఖేష్ అంబానీ ఏదైనా వ్యాపారంలోకి అడుగుపెట్టాడంటే తన వ్యూహాలతో కంపెనీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తారు. టెలికాం నుంచి బెవరేజెస్ వరకు అన్ని రంగాల్లో ఆయన ప్రయాణాన్ని చూస్తే మనకు ఈ విషయం అర్థం అవుతుంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొజక్ట్స్ కింద ఉన్న ఎఫ్ఎంసీజీ కంపెనీ రిలయన్స్ రిటైల్ వెంచర్. అయితే రానున్న 12 నుంచి 15 నెలల కాలంలో రిలయన్స్ తన శీతల పానీయాల వ్యాపారాన్ని విస్తరించేందుకు దాదాపు రూ.8వేల కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా కొత్తగా 12 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్లు, కో ప్యాకేజింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ చర్యలు కోకాకోలా, పెప్సికో వంటి విదేశీ కంపెనీలకు భారత మార్కెట్లో గట్టి పోటీని ఇవ్వగలదని రిలయన్స్ భావిస్తోంది. కంపెనీ ఈ ఏడాది ప్రారంభంలో గౌహతిలో జెరిచో ఫుడ్స్ అండ్ బెవరేజెస్ సంస్థతో ఉత్పత్తి కోసం జతకట్టింది, అలాగే బీహార్ లో మరో ప్లాంట్ ఏర్పాటు జరుగుతోంది. ఇదే తరహాలో భాగస్వామ్యాల ద్వారా ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాని రిలయన్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత ఎఫ్ఎంసీజీ రంగంలో శీతలపానీయాలపై రిలయన్స్ భారీగా బెట్ వేస్తోంది. క్యాంపా కోలా బ్రాండ్ కొనుగోలు తర్వాత దానిని వేగంగా విస్తరించేందుకు అంబానీ ప్రయత్నిస్తున్నారు. సరసమైన ధరలకు శీతలపానీయాలను మార్కెట్లోకి కంపెనీ విడుదల చేయటం పెద్ద పోటీని ప్రేరేపించింది. ప్రస్తుతం శీతలపానీయాల వ్యాపారం కింద రిలయన్స్ క్యాంపా కోలా, సోస్యో, స్పిన్నర్, రస్కిక్, ఇండిపెండెన్స్ బ్రాండ్ల కింద వివిధ ఉత్పత్తులను విక్రయిస్తోంది. ప్రస్తుతం కంపెనీ 18 పానీయ ఉత్పత్తి కేంద్రాలను కలిగి ఉంది. విదేశాలకు కూడా క్యాంపా ఉత్పత్తులను విస్తరించిన రిలయన్స్, శ్రీలంకలో ముత్తయ్య మురళీదరన్ తో జతకట్టి స్పోర్ట్స్ డ్రింక్ స్పిన్నర్ ను రూ.10కి విక్రయించేందుకు ప్రయత్నిస్తోంది. అలాగే అనేక అరబ్ దేశాలకు సైతం ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ శీతలపానీయం క్యాంపా కోలా రూ.వెయ్యి కోట్ల వ్యాపారం చేయగా.. ఇండిపెండెన్స్ కూడా రూ.వెయ్యి కోట్ల రెవెన్యూ జనరేట్ చేసింది. దేశంలో ముందుగానే వచ్చిన రుతుపవనాలు ఈ ఏడాది పీక్ సమ్మర్ సేల్స్ ని దెబ్బతీశాయి.

# ఒళ్లు గగుర్లుపొడిచే సీన్..ప్యాంట్లో దాచి 104 పాములు అక్రమరవాణా..బార్డర్‌లో చిక్కిన స్నేక్స్ స్మగ్లర్



**హైదరాబాద్ పెన్ పవర్:** పామును చూస్తేనే అంతదూరం ఎగిరి దుంకుతాం..మరి దగ్గరగా వస్తే భయంతో పరుగులు పెడతాం..అలాంటిది ఓ వ్యక్తి పాములను ప్యాంట్లో పెట్టుకుని వందల కిలోమీటర్లు ప్రయాణించి సరిహద్దులు దాటేందుకు యత్నించాడు. అతడి ప్యాంట్లో ఉన్న కుప్పలుకుప్పలుగా ఉన్న పాములను చూసి అధికారులంతా షాక్ అయ్యారు. వైల్డ్ లైఫ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న వ్యక్తిని చైనా,హాంకాంగ్ బార్డర్ లో అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హాంకాంగ్ నుంచి చైనాకు పాములను అక్రమ రవాణా చేస్తున్న ఓ వ్యక్తి హాంకాంగ్,షెంజెన్ బార్డర్లో కస్టమ్స్ అధికారులు చిక్కాడు. తనిఖీ లసమయంలో స్మగ్లర్ ప్యాంట్లో దాచిన డ్రాస్టింగ్ బ్యాగుల్లో దాచి పెట్టిన పాములను షాక్ అయ్యారు. ఈ బ్యాగుల్లో దాదాపు 104 వివిధ రకాల జాతులకు చెందిన పాములున్నాయి. దీంతో వన్యప్రాణుల అక్రమ రవాణాపై ఆందోళన, చైనా బయోసెక్యూరిటీపై అనుమానాలు వ్యక్తం చేశారు అధికారులు.

హాంకాంగ్ నుంచి చైనాకు 100కు పైగా పాములను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని చైనా కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. చైనా కస్టమ్స్ అథారిటీ ప్రకారం ..స్మగ్లర్లు ప్యాంట్లో పాములతో కూడిన సంచులు బయటపడ్డాయి. వివిధ రకాల ఆకారం, పరిమాణం,రంగులో ఉన్న పాములు ఆ వ్యక్తి ప్యాంటులో బయటపడ్డాయి. 100పాములను అక్రమంగా రవాణాచేస్తూ వ్యక్తి పట్టుబడటంతో వన్యప్రాణుల అక్రమరవాణాపై ఆందోళన లేవనెత్తిప్పటికీ..వివిధ రకాల జాతుల పాములు పట్టుబడటంతో ఈ ఘటన ఆసక్తి రేకెత్తించింది. జంతువుల అక్రమ రవాణాకు కేంద్రంగా ఉన్న హాంకాంగ్ వన్యప్రాణుల అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి కొన్నేళ్లుగా ప్రయత్నాలుచేస్తోంది. చైనా కఠినమైన బయోసెక్యూరిటీ రూల్స్ అమలు చేస్తోంది. అనుమతి లేకుండా స్థానికేతర జాతుల దిగుమతిని నిషేధించింది. కస్టమ్స్ అథారిటీ చెప్పిన వివరాల ప్రకారం చట్టాలను ఉల్లంఘించేవారి పై చట్టపరమైన చర్యలు అమలు చేస్తోంది. అయితే 104 పాములు ప్యాంట్లో దాచుకొని స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తికి ఏ శిక్ష పడిందో ఇంకా తెలియలేదు.

## రెండు తలలు, మూడు కళ్లు..వింత ఆవుదూడ జననం..పూజలు చేస్తున్న జనం



**హైదరాబాద్ పెన్ పవర్:** వింత ఆవుదూడ జననం..రెండు తలలు, మూడు కళ్లు..భగవంతుని మహిమ, స్వరూపం అని ప్రజలు పూజలు..అద్భుతమైన వింత దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల వారు వస్తున్నారు. ఈ అరుదైన ఘటన యూపీలోని భాగ్ ఫత్ జిల్లాలో చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పత్‌లోని తిక్రి గ్రామంలో రెండు తలలతో ఓ దూడ జన్మించింది. ఆ దూడకు 2 తలలు ,3 కళ్ళు ఉన్నాయి. ప్రస్తుతం అది ఆరోగ్యంగా ఉంది. బాగ్‌పత్ చుట్టుపక్కల స్థానికులు ,ప్రజలు ఈ వింత దృశ్యాన్ని చూడటానికి తండోపతండాలుగా వచ్చారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూన్ 18న ఈ వింత ఆవుదూడ జన్మించింది..స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల వారు దీనిని ఓ మహిమగా చూస్తున్నారు.. దూడను దేవుని ఆశీర్వాదంగా పూజిస్తున్నారు. కొందరు ఆ దూడకు కానుకలు కూడా పెట్టి వెళ్తున్నారని ఆవు యజమాని చెప్పారు. రెండు తలల దూడ జననం ఇప్పుడు తిక్రి లో చర్చనీయాంశంగా మారింది. నేలపై వింత దూడ ..దాని చుట్టూ చాలా మంది జనం గుమికూడిన ఫొటోలు వీడియోలు ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తున్నాయి. సందర్శకులు దీనిని ప్రకృతి అద్భుతంగా చెప్పుకుంటున్నారు. రెండు తలల ఆవుదూడ జననంతో ఆ గ్రామంలో కొత్త సందడి నెలకొంది. రెండు తలల దూడ: వైద్యులేమంటున్నారంటే.. పశువైద్య వర్గాల సమాచారం ప్రకారం..దీనిని రెండు తలల ఆవు, లేదా పాలీసెఫాలీ దూడ అని కూడా పిలుస్తారు. ఇది రెండు తలలతో జన్మించిన జంతువు. ఇది అరుదైన పుట్టుక. పిండం అసంపూర్ణంగా విడిపోవడం లేదా రెండు పిండాల కలయిక కారణంగా సంభవిస్తుంది. ఈ పరిస్థితి ఉన్న చాలా దూడలు చనిపోయి జన్మించినప్పటికీ, కొన్ని స్వల్ప కాలం జీవించగలవని పశువైద్యులు చెబుతున్నారు


**గతంలో ఇలాంటి ఘటనలు..**

భారత్ తో సహ ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి. ఇటీవల సెప్టెంబర్ 2024లో మంగళూరులోని కిన్నిగోలి ప్రాంతానికి చెందిన జయరామ్ జోగి తన ఆవు రెండు తలలు కలిగిన దూడకు జన్మనిచ్చిందని రిపోర్టులు చెబుతున్నాయి.

# అలా అయితే పవన్‌తో రౌడీ పోటీపడాల్సిందే?



ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది







అలియా భట్ కేన్స్ 2025లో గూచీ చీర మరియు పాత హాలీవుడ్ శోభను చంపింది

టాలీవుడ్ నుంచి త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతున్న క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ హరి హర వీరమల్లు, కింగ్ డమ్. పవన్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న %-%హరి హర వీరమల్లు%-% ఆయన నటిస్తున్న తొలి ప్యాన్ ఇండియా మూవీ, అలాగే పవన్ నటిస్తున్న తొలి పీరియాడిక్ ఫిల్మ్. ఈ మూవీ గత కొంత కాలంగా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

జనవరి 14, 2022న ముందు ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ అది కుదరలేదు. అప్పటి నుంచి ఈ సినిమా రిలీజ్ నిరవదికంగా వాయిదా పడుతూ వస్తోంది. జూన్ 12న ఫైనల్‌గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అది కూడా వాయిదాపడింది. ఇప్పుడు కొత్త డేట్ వినిపిస్తోంది. ఈ మూవీని జూలై 18న రిలజ్ చేస్తారని, లేదా జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక ఇదే తరహాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా మూవీ -కింగ్‌డమ్ - వరుసగా వాయిదాపడుతూ వస్తోంది. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై విజయ్ దేవరకొండ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. -లైగం - ఫ్లాపుతో కొత నిరాశకు గురైనా ఈ సినిమాతో మళ్లీ బౌన్స్ బ్యాక్ కావాలనే గట్టి నమ్మకంతో ఉన్నాడు. అయితే వివిధ కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వరుసగా పోస్ట్ పోన్ అవుతూ అందిరిని షాక్‌కు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీని జూలై 25న మేకర్స్ రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. %-%హరి హర వీరమల్లు - జూలై 18న వస్తే ఓకే కానీ అదే జూలై 25న థియేటర్లలోకి వస్తేనే అసలు సమస్య మొదలవుతుందని, అది -కింగ్‌డమ్ -కు తీవ్ర ఇబ్బందిని కలిగించి వసూళ్లపై ప్రభావాన్ని చూపుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. వారం గ్యాప్‌తో రెండు భారీ సినిమాలు రిలీజ్ కావడం కూడా బాక్సాఫీస్ ని ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో ఇరు సినిమాల మేకర్స్ ఆలోచించుకుంటే మంచిదని అభిమానులు కోరుకుంటున్నారు.

## నేడు ఇండియా, ఇంగ్లాండ్ తొలి టెస్ట్.. లైవ్ స్ట్రీమింగ్, టైమింగ్స్, షెడ్యూల్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025-2027 లో భాగంగా టీమిండియా తొలి సవాలుకు సిద్ధమవుతుంది. ఇంగ్లాండ్ తో వారి గడ్డపై తొలి సిరీస్ రూపంలోనే భారత్ కు కఠిన సవాలు ఎదురు కానుంది. శుక్రవారం (జూన్ 20) నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు ఇరు జట్లు ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగుతున్నాయి. ఈ సిరీస్ లో ఆతిధ్య ఇంగ్లాండ్ క్లియర్ ఫేవరేట్ గా కనిపిస్తుంది. అదే సమయంలో భారత్ కుర్రాళ్లతో ఎలా ఆడుతుందో ఆసక్తికరంగా మారింది.

ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ కూడా ఇవ్వలేరని మాజీలు జోస్యం చెబుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

**లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?**

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. సోనీ స్పోర్ట్స్ 1, సోనీ స్పోర్ట్స్ 5, సోనీ స్పోర్ట్స్ 3 (హిందీ), సోనీ స్పోర్ట్స్ 4 (తమిళం, తెలుగు) మ్యాచ్ లను ఎంజాయ్ చేయొచ్చు. ఇక ఆన్ లైన్ లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ఇటీవలే ఐపీఎల్ 2025 హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**టీవీ ప్రసారం: సోనీ స్పోర్ట్స్ 1, సోనీ స్పోర్ట్స్ 5, సోనీ స్పోర్ట్స్ 3 (హిందీ), సోనీ స్పోర్ట్స్ 4 (తమిళం, తెలుగు)**

ఆన్‌లైన్ స్ట్రీమింగ్: జియో హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్ ( https://www.jiohotstar.com/ ) లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది .

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిద్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ జట్టు:**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఓల్లీ పోప్, జో రూట్, జామీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**

1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్
4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్

## కోహ్లీ, రోహిత్‌లు లేకపోతేనే మంచిది.. వారి బ్యాటింగ్ ఘోరం: ఇర్ఫాన్ పఠాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం (జూన్ 20) నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్ లో ఆతిధ్య ఇంగ్లాండ్ క్లియర్ ఫేవరేట్ గా కనిపిస్తుంది. మరోవైపు కుర్రాళ్లతో నిండిన భారత జట్టు ఎలా రాణిస్తారో ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ లోని పిచ్ లు భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. యువ కెప్టెన్ శుభమాన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ కు షాక్ ఇవ్వాలని భారత్ భావిస్తుంది. మరోవైపు ఇంగ్లాండ్ మాత్రం సొంతగడ్డపై భారత్ ను చిత్తు చేయాలని భావిస్తుంది. అనుభవజ్ఞులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత జట్టు బలహీనంగా కనిపిస్తుంది. ఇంగ్లాండ్ తో సిరీస్ కు ముందే రోహిత్, విరాట్ ఇద్దరూ కూడా టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పారు. దీంతో ఇంగ్లాండ్ పై భారత్ ఘోరంగా ఓడిపోతుందని ఇప్పటికే చాలామంది మాజీలు జోస్యం చెప్పారు. అయితే టీమిండియా మాజీఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ మాత్రం రోహిత్, కోహ్లీ లేని కనిపించదని తన భిప్రాయాన్ని తెలిపాడు."రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడం వల్ల భారత జట్టు ఓడిపోతుందని చాలా మంది అనుకుంటున్నారు. కానీ వారిద్దరి లేని లోటు జట్టుపై పడదని నేను నమ్ముతున్నాను. గత ఏడాదిన్నర కాలంగా వారి ఆట ఘోరంగా ఉంది. వారి నుంచి మంచి ప్రదర్శనలు మిస్ అయ్యాయి. ఇద్దరూ బిగ్ ప్లేయర్స్. కానీ పర్ఫార్మెన్స్ బాగా లేదు. జట్టులో ఒక కొత్త ప్లేయర్ 20-25 సగటున పరుగులు చేస్తే అతను కోహ్లీ లేని లోటు తీర్చినట్టే. ఇటీవలే కాలంలో కోహ్లీ తొలి ఇన్నింగ్స్ లో కేవలం 15 పరుగుల చొప్పున మాత్రమే పరుగులు చేశాడు".అని ఇర్ఫాన్ పఠాన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోలో అన్నాడు. ఈ సందర్భంగా కరుణ్ నాయర్ పై ప్రశంసలు కురిపించాడు. " నా అభిప్రాయం ప్రకారం, కరుణ్ నాయర్‌ను ఆడించడం మంచి ఎంపిక. ఎందుకంటే అతను అంతర్జాతీయ క్రికెట్ ఆడి ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో గొప్ప ఫామ్‌లో కనిపించాడు. ప్రస్తుత ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే సాయి సుదర్శన్ ముందుండవచ్చు. కానీ అది వైట్-బాల్ క్రికెట్‌లో. కరుణ్ నాయర్ రెడ్-బాల్ క్రికెట్‌లో క్రమం తప్పకుండా ప్రదర్శన ఇచ్చాడు" అని పఠాన్ గుర్తు చేశాడు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com